# నామినేషన్ల పర్వం షురూ

- తొలిరోజు తొమ్మిది దాఖలు
- పదో తారీఖు వరకు నామినేషన్ల స్వీకారం
- ముహూర్తాలను చూసుకుంటున్న అభ్యర్థులు
- ఆదివారం సెలవు, ఇంకా ఆరు రోజులు మాత్రమే



నగరపాలక సంస్థ నూతన భవనంలో రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు

నిజామాబాద్, నవంబర్ 3 (నమస్తే తెలంగాణ ప్రతినిధి) : అసెంబ్లీ ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ అయ్యింది. శుక్రవారం నోటిఫికేషన్ జారీ కాగా నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ కూడా ప్రారంభమైంది. ఆయా శాసనసభ నియోజకవర్గాల ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయాల వద్ద బారికేడ్లు, బందోబస్తును ఏర్పాటు చేశారు. ఇది వరకే భారత ఎన్నికల సంఘం విడుదల చేసిన షెడ్యూల్ మేరకు నోటిఫికేషన్ జారీ అయ్యింది. నవంబర్ 10వ తారీఖు వరకు అభ్యర్థుల నుంచి నామినేషన్ల స్వీకరణ కొనసాగనున్నది. అభ్యర్థుల నుంచి అధికారులు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. వాటిని ఈ నెల 13న పరిశీలన చేస్తారు. నామినేషన్ల ఉప సంహరణకు గడువు ఈ నెల 15వ తారీఖున ముగియనున్నది. నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థి తన వెంట నలుగురితో మాత్రమే ఆర్‌వో కార్యాలయంలోకి ప్రవేశించేందుకు అనుమతి ఉంటుంది. అభ్యర్థులు తమ నామినేషన్లను సులువుగా సమర్పించేందుకు వీలుగా ఆర్వో కార్యాలయాల వద్ద హెల్ప్ డెస్కులు సైతం ఏర్పాటు చేస్తున్నారు. ప్రతి రిటర్నింగ్ అధికారి కార్యాలయం వద్ద 100 మీటర్ల దూరంలో బారికేడ్లను ఏర్పాటు చేశారు. ఇప్పటికే నామినేషన్ దాఖలుకు సంబంధించి ఆర్వో కార్యాలయాల్లో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మాక్ నామినేషన్ ప్రక్రియను అధికారులు చేపట్టారు.

**కీలక ఘట్టం షురూ...**

ఎన్నికల ప్రక్రియలో కీలకమైన నామినేషన్ల ఘట్టం షురూ కావడంతో ఎలక్షన్ సందడి మొదలైంది. 10వ తారీఖు వరకే నామినేషన్లకు గడువు ఉండడంతో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ఎమ్మెల్యే అభ్యర్థులు, స్వతంత్రంగా పోటీ చేయదల్చిన వారంతా నామినేషన్ దాఖలుకు సమాయత్తం అవుతున్నారు. ఆర్వో కేంద్రంలో రెండంచెల భద్రతను ఏర్పాటు చేసి ఎలాంటి వాహనాలను కార్యాలయం వైపునకు రానివ్వకుండా పహారా కాస్తున్నారు. ఎన్నికల్లో పోటీ చేయనున్న అభ్యర్థులు తమ పేరిట ఏ రోజు ముహూర్తం బాగుందనే విషయమై జాతకాలను చూసుకుంటున్నారు. ఇప్పటికే ప్రధాన పార్టీల నుంచి అభ్యర్థుల పేర్లు ఖరారైన వారంతా నామినేషన్లను దాఖలు చేయడానికి అవసరమైన చర్యల్ని తీసుకుంటున్నారు. నవంబర్ 3 నుంచి 10వరకు నామినేషన్లను స్వీకరించనుండగా నవంబర్ 5న ఆదివారం సెలవు రోజు వస్తోంది. ఈ రోజున నామినేషన్లను స్వీకరించరు. దీంతో మిగిలిన ఏడు రోజుల్లో శుక్రవారం గడువగా... ఇంకా ఆరు రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయి.

**నిబంధనలు ఇవీ...**

నామినేషన్లకు సంబంధించి ఫారమ్‌ను ఆర్వో కార్యాలయం నుంచి ఉచితంగా పొందొచ్చు. లేదంటే ఆన్‌లైన్‌లో డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఒక అభ్యర్థికి 4 నామినేషన్ల వరకు వేర్వేరు సెట్లుగా దాఖలు చేయవచ్చు. రెండు ఫొటోలను అఫిడవిట్, నామినేషన్ పత్రాలపై అతికించాలి. జనరల్ అభ్యర్థులు రూ.10వేలు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులైతే రూ.5వేలు చెల్లించాల్సి ఉంటుంది. ఇందు కోసం వీరు ధ్రువపత్రాలను సమర్పించాల్సి ఉంటుంది.

గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీ అభ్యర్థికి ఆ నియోజకర్గంలోని ఒక ఓటరు ప్రతిపాదించినా సరిపోతుంది. రిజిష్టర్డ్ పార్టీలు లేదా స్వతంత్ర అభ్యర్థులకు కచ్చితంగా ఆ నియోజకవర్గం లో 10 మంది ఓటర్లు ప్రతిపాదించాల్సి ఉంటుంది. ఆర్వో కార్యాలయం గదిలో ఉన్న గడియారం సమయమే ప్రామాణికంగా పరిగణిస్తారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు నామినేషన్లను స్వీకరిస్తారు. చివరి రోజున మధ్యాహ్నం 3గంటలలోపు వచ్చే వారికి అధికారి సంతకంతో స్లిప్ అందిస్తారు. సమయం దాటి వస్తే అనుమతించరు. అభ్యర్థులు, ప్రతిపాదించేవారు ప్రభుత్వానికి ఎలాంటి బకాయిలు ఉండరాదు. ఒక వేళ బకాయి ఉంటే నామినేషన్‌ను తిరస్కరిస్తారు.

## ఉమ్మడి జిల్లాలో మొదటి రోజు తొమ్మిది నామినేషన్లు

ఖలీల్‌వాడి/కామారెడ్డి, నవంబర్ 3 : ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో మొదటి రోజైన శుక్రవారం మొత్తం తొమ్మిది నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. నిజామాబాద్ జిల్లాలో ఐదుగురు, కామారెడ్డి జిల్లాలో నలుగురు నామినేషన్లు దాఖలు చేశారు. నిజామాబాద్ జిల్లాలోని ఆరు నియోజకవర్గాల నుంచి 5 నామినేషన్లు వచ్చినట్లు ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు తెలిపారు.

నిజామాబాద్ అర్బన్ నుంచి వైఎస్సార్ కాంగ్రెస్ నుంచి మహ్మద్ మన్సూర్‌అలీ, బీజేపీ నుంచి ధన్‌పాల్ సూర్యనారాయణ, వైఎస్సార్ టీపీ నుంచి మిర్యాల్‌కర్ జయప్రకాశ్ నామినేషన్లు వేశారు. ఆర్మూర్‌లో ఇండిపెండెంట్ అభ్యర్థి శ్రీనివాస్, బోధన్‌లో ఏఐఎంఐఎం నుంచి మహ్మద్ షర్ఫీల్ పర్వేజ్ నామినేషన్లు వేశారు. బాన్సువాడ, నిజామాబాద్ రూరల్, బాల్కొండ నియోజకవర్గంలో ఒక్క నామినేషన్ కూడా రాలేదని తెలిపారు.

కామారెడ్డి నియోజకవర్గంలో శుక్రవారం నామినేషన్లు దాఖలు ప్రారంభం అయ్యాయని జిల్లా కలెక్టర్ జితేశ్ వీ పాటిల్ తెలిపారు. మొదటి రోజు 4 నామినేషన్లు దాఖలు కాగా జుక్కల్,ఎల్లారెడ్డి నియోజకవర్గాల నుంచి ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదని తెలిపారు. కామారెడ్డి నియోజకవర్గంలో స్వతంత్ర అభ్యర్థులుగా వెంకన్న గుగులోత్, ఆరోళ్ల నరేశ్, చిట్టిబోయిన సులోచనా రాణి నామినేషన్లు దాఖలు చేయగా, బీఎస్పీ నుంచి ఉడ్తవార్ సురేశ్ గౌడ్ ఒక్కో సెట్ చొప్పున నామినేషన్ దాఖలు చేశారని తెలిపారు.

## నేడు స్పీకర్ పోచారం నామినేషన్




పోచారం సెంటిమెంట్‌గా భావించే కారు

బాన్సువాడ, నవంబర్ 3 : బాన్సువాడ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోచారం శ్రీనివాసరెడ్డి శనివారం 11 గంటలకు నామినేషన్ వేయనున్నారు. ఉదయం తిమ్మాపూర్ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుంటారు.అక్కడి నుంచి బాన్సువాడ రిటర్నింగ్ కార్యాలయానికి చేరుకొని నామినేషన్ వేస్తారు.

**కలిసొచ్చిన అంబాసిడర్ -7007**

పోచారం శ్రీనివాసరెడ్డికి ఒక ప్రత్యేకత ఉంది. తన అసలు పేరు పరిగె శ్రీనివాస రెడ్డి.. కానీ తన ఊరి పేరునే మారుపేరుగా మార్చుకున్నారు. తనకు 1984లో బాన్సువాడలో ఓ ఆటో ఫైనాన్స్‌లో లాటరీ టికెట్లు కొన్నారు. లక్కీడ్రాలో కూతురు పరిగె అరుణా రెడ్డి పేరుమీద అంబాసిడర్ కారు వచ్చింది. అప్పుడు సెంటిమెంట్‌గా తీసుకున్న నంబర్ 7007. తాను పయనించే వాహనాల నంబర్ 7007 ఉండడం విశేషం. ఇప్పటివరకు ఏడు సార్లు పోటీ చేసిన పోచారం ప్రతిసారీ ఇదే కారును తన సెంటిమెంట్‌గా వాడుతారు. ప్రస్తుతం 8వ సారి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. ఈ నెల 4 బాన్సువాడలోని ఆర్డీవో కార్యాలయంలో నామినేషన్ వేసేందుకు ఇదే కారుపై వెళ్లనున్నారు. ముఖ్యంగా ప్రత్యర్థి ఎంతటి వారైనా.. ప్రజల ఆశీర్వాదం, అంబాసిడర్ కారు ఉంటే చాలు గెలిచి తీరుతానని నమ్ముతారు. ఇప్పటి వరకు ఎమ్మెల్యేగా ఏడు సార్లు పోటీ చేసి ఆరు సార్లు గెలుపొందారు. 2004లో సెంటిమెంటుగా భావించే అంబాసిడర్ కారులో వెళ్లి నామినేషన్ వేయలేదు. ఆ టర్మ్‌లో పోచారం ఓటమి చవిచూశారు. 2009లో అదే అంబాసిడర్ కారులో వెళ్లగా 26 వేల ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. అటు తర్వాత జరిగిన ఎన్నికల్లోనూ ఇదే సెంటిమెంటును కొనసాగించి విజయం సాధించారు.

## వ్యయ పరిశీలన పక్కాగా నిర్వహించాలి

- ఎన్నికల వ్యయ పరిశీలకుడు పరా శివమూర్తి
- కామారెడ్డి జిల్లా అధికారులతో సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న వ్యయ పరిశీలకుడు శివమూర్తి

కామారెడ్డి, నవంబర్ 3 : ఎన్నికల్లో అభ్యర్థులు చేసే ఖర్చును అకౌంటింగ్ టీమ్ పక్కాగా నిర్వహించాలని జిల్లా వ్యయ పరిశీలకుడు పరా శివమూర్తి అన్నారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నోడల్ అధికారులు, సహాయ వ్యయ పరిశీలకులు, ఎఫ్ఎస్‌టీ, వీఎస్‌టీ, ఎస్ఎస్‌టీ తదితర బృందాలు, ఎన్నికల విభాగం అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి జితేశ్ వీ పాటిల్, ఎస్పీ సింధూశర్మతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అభ్యర్థుల ఖర్చులకు సంబంధించి ఎలా లెక్కించాలి, రిజిస్టర్లలో ఎలా నమోదు చేయాలో అకౌంటింగ్ టీమ్‌కు పూర్తి అవగాహన ఉండాలన్నారు. అన్ని కమిటీలు నుంచి సమాచారాన్ని సేకరించి వాటి ఆధారంగా ఖర్చును లెక్కిస్తూ రోజువారీ నివేదికలు సమర్పించాలని సూచించారు. అకౌంటింగ్ నిర్వహణలో అనుమానాలు ఉంటే వెంటనే నివృత్తి చేసుకోవాలన్నారు. కలెక్టర్ జితేశ్ వీ పాటిల్ మాట్లాడుతూ.. చెక్ పోస్టుల వద్ద గట్టి నిఘా పెట్టామన్నారు. ఎస్పీ సింధూశర్మ మాట్లాడుతూ.. జిల్లాలో నగదు, మద్యం, నార్కోటిక్ వంటివి అక్రమంగా రవాణా కాకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఇప్పటి వరకు రూ.కోటి 72 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు. అనంతరం కంట్రోల్ రూంలో ఎంసీఎంసీ ద్వారా చేస్తున్న 18 చానళ్ల రికార్డింగ్, సామాజిక మాధ్యమాల పరిశీలన, సీ-విజిల్, 1950 పనితీరును వ్యయ పరిశీలకుడు పరా శివమూర్తి పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. సమావేశంలో నోడల్ అధికారులు, అకౌంటింగ్ టీమ్, ఎలక్షన్ సూపరింటెండెంట్లు తదితరులు పాల్గొన్నారు.


NAMASTHE TELANGANA CLASSIFIEDS

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

**BUSINESS OFFER**

★ ప్లాస్టిక్ కవర్లకు ప్రత్యామ్నాయం, పర్యావరణానికి అనుకూలం. 100% ఆర్గానిక్ విలువలతో తయారవుతున్న *బయోడిగ్రేడబుల్* కవర్లను మార్కెటింగ్ చేయుటకు డిస్ట్రిబ్యూటర్లు, డీలర్లు మరియు మార్కెటింగ్ సిబ్బంది కావలెను. సంప్రదించండి: 9848211153, 9490786468.
NT-320324-All

**PLOT FOR SALE**

★ Nizamabad, Near Water Tank, Laxmi Priya Nagar, Behind Vijay Public School 220 Sq.yds. Open Plot for Sale. Call: 9848891372, 9423451827, 8247454964.
NT-477

**PLOT FOR SALE**

★ హైదరాబాద్, హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ, జనచైతన్య, బాటసింగారం శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును/ అమ్మబడును, నో Brokers. Ph: 9666912111, 7995005999.
NT-318030




**CHANGE OF NAME**

★ I GURRAPU VENKATI S/o GURRAPU ASHANNA, Mother Name GURRAPU RAJJAVVA, Wife Name GURRAPU SAVETERI (OLD NAMES) R/o. H.No.3-121, Konapur (V), Banswada (M), Kamareddy Dist. TS.I have Changed to KALVARALA VENKATI S/o. Late: KALVARALA ASHANNA, Mother Name Late: KALVARALA RAJJAVVA, Wife Name: KALVARALA SAVITHRI (New Names).
NTZ-78524

**CHANGE OF NAME**

★ I, THATIKONDA SAICHAND, S/o. Tatikonda Krishna Murthy, R/o. H.No. 3-1-94, Weekly Market, Kamareddy-503 111, T.S. Changed My Name as "TATIKONDA SAICHAND".
NT-320768

**CHANGE OF NAME**

★ I, THATIKONDA SWETHA, W/o. Tatikonda Saichand, R/o. H.No. 3-1-94, Weekly Market, Kamareddy-503 111, T.S. Changed My Name as "TATIKONDA SWETHA".
NT-320768

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.